

2 లో

## మఠం వెళ్ళే ఆర్టీసీ బస్సుల కోసం భక్తుల ఎదురు చూపులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 07 బుధవారం సంపుటి : 29 సంచిక : 105

## నిబద్ధతతో పని చేసి గుర్తింపు పొందాలి



– టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే6): తీసుకున్న పదవులకు న్యాయం చేయాలని ఎర్రగొండ పాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు అన్నారు. పుల్లల చెరువు మండల కేంద్రంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేడికొండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆయనను కలిశారు. ఈ సందర్బంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పదవులు బాధ్యత అని గుర్తు చేశారు. నిబద్దతతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని, కమిటీ సభ్యులకు సూచించారు. జాయింట్ సెక్రటరీ టైటాన్, ఆంజనేయులు తదితరులు ఎరిక్షన్ బాబు ను కలిసిన వారిలో ఉన్నారు.

## రాచర్ల మండల బంగారు బాల్యం పైలట్ ప్రాజెక్టు ను అభినందించిన కలెక్టర్






అగ్ని న్యూస్, గిద్దలూరు (మే 6): రాచర్ల మండలం బంగారు బాల్యం పైలెట్ ప్రాజెక్టు ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ అభినందించారు. గత నెల 22 వ తేదీ నుంచి ఈనెల 5 వ తేదీ వరకు జరిగిన బంగారు బాల్యం చైల్డ్ మొబైల్ సర్వే లో 364 మంది వనరబుల్ చిల్డ్రన్ మరియు వారి కుటుంబ వివరాలను సేకరించి వివిధ అంశాలను పరిశీలించి డాక్యుమెంట్ ను జిల్లా నోడల్ అధికారి 2 లో

## శ్రీశ్రీశ్రీ పట్టాభిరాముల వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,బెస్తవారిపేట(మే6):మండలంలోని జె.సి.అగ్రహార గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ పట్టాభి రాముల వారి దేవాలయ 9 వ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవంలో గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట పలువురు వైసీపీ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు ఉన్నారు.

## పెద్దపులి కదలికలపై నిరంతర నిఘా



– డిప్యూటీ రేంజర్ ప్రసాద్ రెడ్డి

అగ్ని న్యూస్,అర్ధవీడు (మే6): మండలంలోని అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలపై నిఘా ఉంచామని మార్కాపురం డిప్యూటీ రేంజర్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం అర్ధవీడు, కంభం పరిసర ప్రాంతాలలో ఉన్న అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం ఉన్నట్లు గుర్తించినట్లుగా ఆయన అన్నారు. పెద్దపులి కదలికలు గుర్తించేందుకు రాత్రిపూట కూడా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు డిఆర్ఓ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఒంటరిగా అడవిలోకి వెళ్ళద్దని విజ్ఞప్తి చేశారు.

## మఠం వెళ్ళే ఆర్టీసీ బస్సుల కోసం భక్తుల ఎదురు చూపులు

మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 6): కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో జరుగుతున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలకు వెళ్లేందుకు వివిధ ప్రాంతాల నుండి గిద్దలూరువచ్చిన భక్తులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. నిలిచేందుకు నీడ లేక ఎండలో అలమటిస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు కనీసం ఆదాయం వచ్చే పనులపై దృష్టి సారించక పోవడం విడ్డూరంగా ఉంది.

## రాచర్ల మండల బంగారు బాల్యం పైలట్ ప్రాజెక్టు ను అభినందించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి ...

వారణాసి గిరిధర శర్మ, ఆధ్వర్యంలో రాచర్ల మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటరామిరెడ్డి, రాచర్ల మండల విద్యాశాఖ అధికారి ఏ శివ కోటేశ్వరరావు, 13 సచివాలయాల మహిళా పోలీసులు, జిల్లాకలెక్టర్ రివ్యూ లో పాల్గొని వారికి అందజేశారు.రాచర్ల మండల పైలెట్ ప్రాజెక్టు అనుసరించి ప్రకాశం జిల్లా అంతట ఈ కార్యక్రమాన్ని అమలు చేయుటకు కలెక్టర్ సిద్ధమైనట్లు సమాచారం. రాచర్ల మండలం పైలెట్ ప్రాజెక్టులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని కలెక్టర్ తమీమ్ అన్సారియ అభినందించారు.

## బొప్పాయి పంట నష్టాన్ని పరిశీలించినఉద్యాన అధికారి






అగ్నిన్యూస్,తర్లుపాడు(మే6):మండలంలో నిన్న వీచిన ఈదురు గాలులకు ఓబాయిపల్లి, లక్ష్మక్కపల్లి, రాగసముద్రం, కొండారెడ్డిపల్లి గ్రామాలలో బొప్పాయి తోటలు నేలకు ఒరిగి రైతుకు తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. విషయం తెలుసుకున్న ఉద్యానశాఖ అధికారి దాసు రమేష్,వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు నెలకు ఒరిగిన బొప్పాయి తోటలను పరిశీలించారు. రాగసముద్రంలో 15 మంది రైతులకు సంబంధించిన 38 ఎకరాలు కలుజువ్వలపాడు, 4మంది సంబంధించి 12 ఎకరాలు, జంగంరెడ్డిపల్లి15 మంది 35 ఎకరాలు, ఓబాయ పల్లి 43మంది రైతులకు నుంచి 61ఎకరాలు, కొండారెడ్డిపల్లి 16 మంది రైతులకు 31 ఎకరాలు, లక్ష్మక్కపల్లి 5 మంది రైతులకు 19 ఎకరాలు వరకు మొత్తానికి తర్లుపాడు మండలం లోని 98 మంది రైతులకు197 ఎకరాల వరకు బొప్పాయి పంట పూర్తిగా నష్టం వాటిలినట్లుగా పరిశీలించడం జరిగినది.నేలకు ఒరిగిన బొప్పాయి పంట పై నష్టపరిహారం ప్రాథమిక అంచనా ఇప్పటికే పై అధికారులకు పంపించడం జరిగింది. తుది జాబితాను ఈ రెండు రోజుల్లో పై అధికారులకు చేరవేసి, రైతులకు మేలు జరిగే విధంగా చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, బుర్రయ్య, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సీతానవమి (సీతమ్మ పుట్టినరోజు)





అగ్ని న్యూస్,మార్కాపురం (మే 6): సీతమ్మ వారి పుట్టినరోజు వేడుకలను నెహ్రూ బజారు లోని పాండురంగ స్వామి గుడిలో ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలందరూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీతామాత ను ఆదర్శంగా తీసుకుని ఎలా ఉండాలో కుటుంబ విలువలని పిల్లలకు ఎలా మనము తెలియ జేయాలనీ,సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల గురించి, సమాజ శ్రేయస్సు కోసం మహిళలు ముందుకు రావాలని, ప్రతి మహిళ సమాజం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ మార్కాపురం జిల్లా దుర్గా వాహిని సంయోజక గోళ్ళ అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గుంటక వనజాక్షి, గోళ్ళ వరలక్ష్మమ్మ, పూసల ప్రసన్న,నారాయణం లావణ్య , రాధా రాణి, ఊటుకూరి గృహలక్ష్మి, తడికమల్ల జయశ్రీ, శాసనాల సరోజినీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్యకర్తను పరామర్శించిన పుల్లల చెరువు వైసీపీ నాయకులు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే6): ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడిన పుల్లల చెరువు వైసీపీ కార్యకర్త దండిబోయిన గంగు రాజు యాదవ్ ను పుల్లల చెరువు వైసీపీ మండల నాయకులు పరామర్శించారు. చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి, పుల్లల చెరువు మండల ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు, వైసీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోర్లకుంట జానకీ రఘు, మండల సీనియర్ నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, సింగా ప్రసాద్, లింగం రవి, బూచెపల్లి వేంకటేశ్వర్లు, గొడుగు అంజి,కంచర్ల కొండలు, ఖాసీం వలి, గంగు రాజు లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గిద్దలూరు కేంద్రంగా పొగాకు కొనుగోలు కేంద్రం కావాలిరైతులు







అగ్నిన్యూస్,గిద్దలూరు(మే6): గిద్దలూరు కేంద్రంగా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల రైతులు అధికారులను ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తున్నారు.ఇటీవల అకాల వర్షాలతో ఎకరాకు రూ. 70 వేల వరకు పెట్టుబడి పెట్టి పొగాకు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పొగాకు కొనుగోలు కేంద్రం సమీపంలో లేకపోవడం వల్ల సకాలంలో పొగాకు అమ్ముకోలేక నష్టపోయామని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక తాటిచెర్ల గ్రామంలోనే 100 ఎకరాలకు పైగా పొగాకు పంట వేసిన రైతులు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు గిద్దలూరు కేంద్రంగా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పొగాకు రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## తూర్పు వీధి అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం సమ్మర్ ప్రోగ్రాం



అగ్నిన్యూస్,మార్కాపురం(మే6):ఐసిడిఎస్ ప్రాజెక్టులో మంగళవారం కిశోర వికాసం సమ్మర్ ప్రోగ్రాం లో భాగంగా తూర్పు వీధి అంగన్వాడి కేంద్రంలో కిశోర బాలికలకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ డి సుశీల దేవి మాట్లాడుతూ కిశోర బాలికల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత మెన్సువల్ పీరియడ్ సమయంలో ఎలాంటి పరిశుభ్రత పాటించాలో వివరించారు.ఎం ఎస్ కె ఫ్రెండ్స్ గురించి బాల్య వివాహాల గురించి అక్రమ రవాణా గురించి మాట్లాడారు. కిశోర బాలికలకు పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు, ఆశా కార్యకర్త ఎంఎస్కే సూపర్వైజర్ ఎం బుజ్జి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన నాయకుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





అగ్ని న్యూస్,మార్కాపురం (మే 6):పట్టణంలోని కంభం రోడ్ నాగుల పుట్ట శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం నందు మార్కాపురం జనసేన న్యాయ సలహాదారులు రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ప్రెసిడెంట్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, దేవస్థాన కమిటీ వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చేయాలి




## – ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే6): తెలుగుదేశం పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని టీడీపీ శ్రేణులకు గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం లోని మండల ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పటిష్టమైన నాయకత్వాన్ని బలపరుచుకోవాలని ప్రతి ఒక్కరూ తమ పరిధిలో సమర్థవంతంగా పని చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, కటికే యోగానంద్, తోట శ్రీనివాసులు, బోనేని వెంకటేశ్వర్లు, బండ్లమూడి ఆంజనేయులు, సయ్యద్ శానేషా వలి, మార్కెట్ యార్డ్ చైర్మన్లు పూనూరు భూపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్లు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, కేతం శ్రీను, గుంటక నరసింహా, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి, మరియు క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అలాంటి ఇళ్ళలో ఉండే వారు కరెంట్ బిల్లులు, ఆధార్ కార్డు సచివాలయంలో సమర్పించాలి



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే6):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ 30 ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల యందు 2019 అక్టోబర్ 15 లోపు భూముల యందు నిర్మించిన నిర్మాణాలకు సంభందించి వాటిని క్రమబద్దీకరించుటకు చర్యలు చేపట్టడం జరిగింది. సదరు నిర్మాణాలు క్రమబద్దీకరణకు గతంలో ప్రభుత్వం ద్వారా ఇంటి నిర్మాణలకు లబ్ది పొందినవారు, అద్దె ఇంటిలో ఉంటూ 300 యూనిట్లు కరెంటు బిల్లు దాటనివారు, సదరు ప్రభుత్వ స్థలాలలో నిర్మాణలు ఉన్నవారు వాటికీ సంభందించి కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఆధార్ కార్డులు వగైరా సమీప సచివాలయం లో సమర్పించాలని గిద్దలూరు డిప్యూటీ తహసీల్దార్ అక్తర్ నాయబ్ హుస్సేన్ సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శాంతా కుమారి, పట్టణ రెవిన్యూ అధికారులు, సచివాలయ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# 20 న జాతీయ సమ్మె



అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 6): దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మిక సంఘాల జాతీయ సమ్మెలో భాగంగా గిద్దలూరు మండలంలో ఉన్న ఆశా వర్కర్లు, మెప్మ ఆర్పీలు, అంగన్వాడీలు, ఈ నెల 20వ తేదీన సమ్మె చేస్తున్నామని ఆయా ప్రభుత్వ అధికారులకు మంగళవారం సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఎస్.కె ఫాతిమా, జి విశ్రాంతమ్మ, ఎం సరోజ, ఏ మున్నా, నూర్జహాన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను సవరణ చేసి కార్మిక హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు అందరికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్ అమలు చేయాలని అన్నారు.

# సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు జయప్రదం చేయండి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే6): సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు 20 నుండి 24 వరకు ఒంగోలులో నిర్వహించనున్నట్లు ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ యర్రగొండపాలెం మండల మహాసభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్ కు మరో రెండు రోజులలో యుద్ధం ప్రారంభమవుతుందని,ఈ యుద్ధంలో ఎవరు మరణిస్తారో తెలియదని,దేశానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి కొంత సమయం పడుతుందని ఆర్థిక శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారని అన్నారు. భారతదేశానికి పాకిస్తాన్ కు యుద్ధం కానీ జరిగితే పాకిస్తాన్ మరో వంద సంవత్సరాలు అభివృద్ధి వెనక్కి వెళ్తుందని ఉన్నారు. యుద్ధం అనివార్యమైతే తప్ప యుద్ధానికి వెళ్ళటం అంత మంచిది కాదని, యుద్ధం వల్ల దేశం ఆర్థికంగా దివాలా తీస్తుందన్నారు.దేశంలోని ప్రజలు,సైన్యం నష్టపోతుంది.యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నం చేయండని, సీపీఐ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుందన్నారు.అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను దేశంలో ఉండే బడా కార్పొరేట్ సంస్థలు, ఆదాని అంబానీ లాంటివారికి,ప్రపంచ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఆయన వివరించారు. భారతదేశంలో వామపక్ష పార్టీలు అందరు కోరేది మీరు మావోయిస్టు పార్టీని అంతం చేస్తామనే పేరుతోటి ఆదివాసులు గిరిజనుల మీద దాడి చేసి కాల్చి చంపడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాల్పులు ఉపసంహరించండి. ఆదివాసులతో, మావోయిస్టులతో చర్చలు జరపండి తద్వారా భారతదేశంలో శాంతిని నెలకొల్పండి.అడవి ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనలకు రక్షణ కల్పించాలని ఆయన తెలిపారు.అడవి ప్రాంతంలో 400 మంది మరణించారు.ఇంకా కాల్పులు కొనసాగి స్తున్నారు.దేశాన్ని పాలిస్తున్న ప్రధాన మంత్రి మోడీ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కష్టపడి సంపాదించిన సంపద ద్వారా మనం సృష్టించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను అత్యంత చౌకగా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నారని అన్నారు.అటవీ ప్రాంతంలోకి ఆరు లైన్ల రోడ్డు వేస్తున్నారు.అక్కడ గిరిజనులకు వాహనాలు ఏమి ఉండవు నడిచి వస్తారు.అటవీ ప్రాంతంలో ఉండే ఖనిజ సంపదను బయటికి తరలించడానికి యదేచ్ఛగా సంపదను దోచి పెట్టడానికి, ప్రభుత్వ సంపదను దోచిపెట్టి ఈ రోడ్లు వేస్తున్నారని ఆయన విమర్శించారు.వెలిగొండ ప్రాజెక్టుకు నాలుగువేలు కోట్లు కేటాయించలేని సీఎం చంద్రబాబు నాయుడు 84 వేల కోట్లతో పలకచర్ల నిర్మాణం ఎలా చేపడుతాడని ఆయన ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చారు.ఈ హామీలన్నీ నెరవేర్చాలంటే కేంద్రం బడ్జెట్ ఇస్తే తప్ప రాష్ట్ర బడ్జెట్ తో ఈ హామీలు సాధ్యం కావని ఆయన అన్నారు.మాజీ సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ ను అప్పుల రాష్ట్రంగా చేశాడని అన్నారు.పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రకాశంలో 4లక్షల ఎకరాలకు సాగునీరు,20 లక్షల మందికి త్రాగునీరు అందుతాయని ఆయన అన్నారు.ఈ సంవత్సరం అన్ని రకాల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన నష్టపరిహారం ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని ఆయన విమర్శించారు.సామాన్య ప్రజానీకానికి ఏ మాత్రం అవసరం లేని రాజధాని పేరుతోటి మొత్తం రాష్ట్రాన్ని మరొకసారి అప్పులు ఊబిలోకి చంద్రబాబు తీసుకెళ్తు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్,సీపీఐ సీనియర్ నాయకులు టీసిహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాధం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మన్నే సాంబశివరావు,బాణాల రామయ్య, ప్రజానాట్యమండల నాయకులు గుంటూరు శ్రీను,వై వెంకటశివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు,కే గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నేడు మండల టిడిపి అనుబంధ సంఘాల ఎన్నిక





## - పాల్గొననున్న గూడూరి ఎరిక్షన్ బాబు
## - విజయవంతం చేయాలని మెట్లు పిలుపు

అగ్ని న్యూస్, పెద్దారవీడు (మే 6): మండలంలో ని దేవరాజుగట్టు గ్రామం లోని గుమ్మా గంగరాజు కళాశాల( శ్రీ ఇందిరా ప్రియదర్శిని కళాశాల) లో నేటి ఉదయం 9 గంటలకు పెద్దారవీడు మండలంలోని అన్ని గ్రామాల సంస్థాగత ఎన్నికలు, గ్రామ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పర్యవేక్షణలో జరుగుతాయి. కావున పెద్దారవీడు మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఖచ్చితంగా పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి కోరారు. సమావేశానికి హాజరయ్యే అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కెవిఎస్ వివరాలను ఖచ్చితంగా తీసుకురావాలని మెట్టు శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# నేడు రజక ఉద్యోగుల సమావేశం

అగ్నిన్యూస్,మార్కాపురం(మే6): స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం నందు గురువారం ఉదయం 10 గంటలకు రజకుల,రజక ఉద్యోగుల సమావేశం జరుగునని రాష్ట్ర రజక సహకార సంఘాల సమాఖ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మాజీ డైరెక్టర్ కనిగిరి బాల వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర రాష్ట్ర వాషర్ మెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, డైరెక్టర్ గుర్రపు శాల రామకృష్ణ, డాక్టర్ స్వర్ణ గీత, మెడికల్ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్చార్జి పి.వి.కృష్ణరావు లు హాజరవుతారని కావున పట్టణంలో ఉన్న రజక సోదర సోదరీమణులు ఉద్యోగులు హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కనిగిరి బాల వెంకటరమణ కోరారు.









# మంత్రి లోకేష్ దిష్టిబొమ్మ దహనం కు ప్రయత్నించిన ఏబీవీపీ



– అడ్డుకున్న పోలీసులు

అగ్ని న్యూస్, ఒంగోలు (మే 6): జీవో నెంబర్ 77 పైన స్పష్టమైన నిర్ణయం ఇవ్వకపోతే ఐసెట్ పరీక్షను అడ్డుకుంటాం అని ఎబివిపి ప్రకటించింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో జీవోనెంబర్ 77 రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దిష్టిబొమ్మ దగ్ధానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా నెల్లూరు విభాగ్ కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ఈ నెల 7 న ఐసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారని, జీవో నెంబర్ 77 పైన ఏ స్పష్టమైన నిర్ణయం ఇవ్వకపోతే రేపు జరిగే ఐసెట్ పరీక్షలు ఏబీవీపీ ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం ఎంతో సిగ్గు పడాల్సిన విషయం అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు తమ ప్రభుత్వం రాగానే జిఓ నం. 77 ను రద్దు చేస్తాం అని చెప్పి, ప్రభుత్వం ఏర్పడి నేటికి 327 రోజులవుతున్న దానిని పట్టించుకునే నాధుడే లేదు అని విమర్శించారు. నిలధీస్తుంది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అంకిరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కళ్ళు తెరిచి విద్యార్థుల వైపు చూడాలని అదేవిధంగా పీజీ విద్యార్థుల మెడ మీద కత్తిలా తయారైన జిఓ నం. 77 ను ఐసెట్ పరిక్షలకు ముందే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , సుదర్శన్, గురునాథ్, శామ్యూల్,అయ్యప్ప, నరేంద్ర, ఈశ్వర్ రెడ్డి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)